శైలి ప్రచురణలు మీ ప్రగతికి సోపానాలు

# ప్రేమ పుస్తకం
# ప్రేమ శాస్త్రం

A GOOD BOOK IS A GOOD FRIEND

శైలి

'శైలి ప్రచురణలు' మీ ప్రగతికి సోపానాలు

# ప్రేమ పుస్తకం

(స్వీట్ రొమాంటిక్ కవితలు. ప్రేమ సూక్తులు. రొమాంటిక్ టిప్స్)



A GOOD BOOK IS A GOOD FRIEND

శైలి

శైలి

# ఏమివ్వగలను

ఉషోదయం ఉద్భవించే తీరాన నీవు ఉదయించావో

జాబిలమ్మ తీరాన నీవు జన్మించావో...

ఏ తీరాన నీవు ఉద్భవించావో

నా స్నేహం అనే దరికి వచ్చి చేరావు...!

నా చుట్టూ మునుపు లేని వెలుగుని నింపి...

నును వెచ్చని నీ స్నేహమనే వేడిని పంచావు...!

ఏమీ కాని నన్ను నీ కలువ కంట నింపుకుని...

మృధు మధురమైన మనస్సున ప్రతిష్ఠించుకుని...

'నేస్తం' అనే పదవిని నాకు యిచ్చి గౌరవించావు...!

ఇన్ని ఇచ్చిన నీకు అన్నీవున్నా ఏమీలేని నేను...

నీకు ఏమివ్వగలను...?

నా మదిలో దాగివున్న స్నేహాన్ని తప్ప...!

# మనసా... పలకవే...!

మనసా నేనంటే నీకింత అలుసా...?
తెలిసీ తెలియని ఊహలతో మరెన్నో ఊసులతో...
ఊరిస్తావు మురిపిస్తావు మైమరిపిస్తావు...
కలలలోగిళ్లలో తోరణాలు కట్టిస్తావు...
ఎన్నోప్రేమ ఊహలతో అలరిస్తుంటావు...
తుళ్ళిపడుతుంటే ముసిముసిగా నవ్వుతుంటావు
కనులకు కానరాని రూపమై...
ఎదుటనిలువని శిల్పమై
నవ్యమైన రూపాలతో ఆడిస్తూ... అలరించే...
ఓనా మనసా... నేనంటే నీకింత అలుసా...?!

# స్నేహభావం

ఓ నా ప్రియ నేస్తమా..!

కల్మష మెరుగని నీ స్వభావం

చూపింది నాపై ప్రభావం...!

పెంచుకున్నాను నాపై స్నేహభావం...

పొందాను ఎంతో మంచి అనుభవం...

చెరగని మన స్నేహ బంధం...

ఎన్నటికీ మరువలేని సంబంధం..

అదే మన స్నేహ బంధం..!

# నేస్తం... ఇది నిజం...!

మనసు నిండా నిండిపోయిన మధుర భావం

మాటల కందని మౌనమైతే

కవితగా మిగిలి పోతుంది పాటగా మారిపోతుంది..!

కరకు శిలలో కూడా కళలు దాగి ఉంటాయి...!

శిల్పి చేతి ఉలి పిలిచినపుడు...

శిలసైతం శిల్పమై బదులు పలుకుతుంది

రాతి గుండె కూడా వెన్నలాగ కరిగిపోతుంది...!

అనురాగ పల్లకిలో నువ్వొచ్చి...

నా ఎదపై స్వాతి చినుకులను కురిపించి...

నా మనస్సున ఎవ్వరూ అధిరోహించని స్థానాన్ని

అందుకున్నావు...!

నమ్మకపోతే నా ముందుకు రా ప్రియనేస్తమా...

నా కళ్ళ లోగిళ్ళలో నిన్ను నీకు చూపిస్తాను...!!

# నీ తోడు కావాలి

మాటరాదు ఇప్పుడు చూపులే మాటలవుతాయి...

మనసు చలించదు దేవాలయంలోని

ధ్వజస్తంభంలాగ నిలకడగా వుంటుంది...!

కాలం ఆగదు సాగిపోతు వుంటుంది...!

నీ నవ్వుల పువ్వుల గుభాళింపులతో వెచ్చగా...

ఇప్పటికప్పుడు ఈ దృశ్యం ఇలాగదే నిలిచిపోదు...!

రేపెప్పుడో ఓ తీయని జ్ఞాపకమై మిగిలి పోతుంది...!

నిజం చెప్పనా నేస్తం...!

మనసుకేమీ మాటలు రావు చూపులకేమీ భాషలేదు...!

మాటలు రాని భాషలేని నా భావోదిక్తతకి భాష్యం

చెప్పనా?

మాటలు పంచుకోవటానికో మనసు పంచుకోవటానికో...

ప్రతి సాయంత్రం ప్రాణంతో ప్రాణమైన తోడుకరు కావాలని

అంతే...!

# స్నేహాకాంక్ష

శశిరపు రాత్రి వెన్నెలలో ఆనంద హేతువై
సంతోష సాగరంలో విహరిస్తూ...
ప్రపంచ మంతటికీ సంతోషాన్ని వెదజల్లుతూ...
వికశించిన గులాబీపై స్నేహాకర్షణ కొద్దీ...
దివి నుండి రాలిన హిమబిందువు మరింత శోభను
చేకూర్చుతుంది...!
సూర్యోదయాన ఉషాకిరణాలు...
ఆ లేత పడుచు గులాబీ హృదయాలను స్పర్శించగా...
ఆ స్పర్శతో పులకరించేటట్లుగా గులాబి వికసించి నవ్వి
సుగంధ పరిమళాన్ని వెదజల్లుతుంది...!
స్నేహాకాంక్షతో పరిపూర్ణమై వికసించిన...
రెండు నిండు మనసుల మధ్య ఏర్పడిన బంధము
స్నేహానికి ఓ సరిక్రొత్త నిర్వచనాన్ని కాంక్షిస్తుంది...!!!

'శైలి ప్రచురణలు' మీ ప్రగతికి సోపానాలు

# ప్రేమ శాస్త్ర

## లవ్ చెయ్యాలా... వద్దా...?




శైలి

# అమ్మాయిలు అబ్బాయిలలో ఏం చూసి ఇష్టపడతారు?

1 పెద్దకళ్ళున్న అబ్బాయిలు అమ్మాయిలను ఇట్టే ఆకర్షిస్తారు.

2. చిన్న ముక్కు ఉన్న టీనేజ్ కుర్రాళ్ళు అమ్మాయిలకు బలేగా నచ్చుచారు.

3. సుతిమెత్తని దవడలు, నిండు పెదవులు ఉన్న మగవారిని అమ్మాయిలు మెచ్చుతారు.

4. ఠీవీతో కూడిన నడక, గంభీర వందనం చిన్నగడ్డం కలిగిన హ్యాండ్‌సమ్‌లకు అమ్మాయిలు ఎక్కువగా ఓటు వేస్తారు.

5. ఆరు అడుగుల ఎత్తున్న అజానుభాహులలో, మోస్తారు కండలు కలిగిన సల్మాన్‌ఖాన్‌లను, పొదునైన గడ్డం, స్టైలిష్ చిరునవ్వు ఉన్న మగరాయుడులను అమ్మాయిలు అమితంగా ఇష్టపడగారు.

6. స్టైలిష్ హెయిర్‌స్టైల్, పొగడ్తలతో కూడిన మాటతీరు, వెడల్పాటి నుదురు ఉన్న మగవారి గురించి ఇక చెప్పనక్కరలేదు. వాళ్లు ఎక్కడ ఉంటే అక్కడ అమ్మాయిలు పరుగెత్తుకుని వస్తారు.
7. వీటన్నింటికి మించి తండ్రిలాగా సంరక్షణ, తల్లిలాగ ఓదార్పు, ఫ్రెండ్‌లాగా అభిమానం, గుండెనిండా ప్రేమ, తనకోసం ఏమైనా చేయగలనన్న ధీమా, కష్టాలు ఎన్ని వచ్చినా నేను ఉన్నాను అనే భరోసా, అతని సమక్షంలో ఉంటే టైం తెలియనంతగా మైమరపింపచేసే మగవాళ్ళంటే మరీ మరీ ఇష్టపతారు మగువలు



# అబ్బాయిలు అమ్మాయిలలో

# ఏం చూసి ఇష్టపడతారు?

1 చక్రాల్లాంటి కళ్లు చుక్కలాంటి అమ్మాయిల అందానికి ఆనవాళ్లు ఇలాంటి కళ్లున్న అమ్మాయిలను అబ్బాయిలు ఇష్టపడతారు.

2 చక్కనమ్మ చిక్కినా అందమే అన్నట్లు ఉంటే సన్నని నడుము, చిన్న గడ్డం, వెడల్పాటి నుదురు స్పష్టమైన దవడలు, అందానికి తగ్గ ఎత్తున్న అమ్మాయిలంటే అబ్బాయిలు పడి చస్తారు.

3 చిరునవ్వుల వరమిస్తే చితినుండి లేచి వస్తాననే అబ్బాయిలను తన చుట్టూ తిప్పుకోవాలంటే చక్కని చిరునవ్వే అడవాళ్ళ ఆయుధం.

4 స్టైలిష్‌గా నవ్వీ నవ్వనట్టు బుగ్గమీద సొట్టతో అంతమైన పెదవులు గులాబీ రేకులాగా విచ్చుకున్నట్లు నవ్వే అమ్మాయిలంటే అబ్బాయిలకు మహా మోజు, ఆలాంటి వాళ్ళను అబ్బాయిలు ఖచ్చితంగా ఇష్టపడతారు.

5 ఎత్తైన పిరుదులు, స్టైలిష్ నడక, ఆ నడకకి తగినట్లు లయ బద్ధంగా ఊగే వాలుజడ ఉన్న వయ్యారి అంటే అబ్బాయిలు అభిమానిస్తారు ఆరాధిస్తారు.

6 గుండ్రని ఎద, ఎదయకు 10 రెట్లు ఉండే వృష్టభాగం చక్కని వస్త్రధారణ కలిగిన మగువలని ఇష్టపడని మగవాడు ఎవరూ ఉండడు.

7 అన్నింటికీ మించి అబ్బాయిలని అర్థం చేసుకునే మనస్తత్వం అమితంగా ప్రేమించే గుణం, అరమరికలు, రహస్యాలు దాచకుండా, ఆడంబరాలకు అత్యాసకు పోకుండా ఆత్మ సంతృప్తితో అబ్బాయిలను ఇష్టపడే

అమ్మాయిలు ఏ అబ్బాయి వదులుకోడు. జీవితాంతం తోడు ఉంటాడు.

8 ఆడది ఆడది లాగే ఉండాలి కానీ ఆడే దానిలా ఉండకూడదు. ఆడించే దానిలాగా అసలు ఉండకూడదు. మగవాడు లాడా ఉండాలని అసలు అనుకోకూడదు.

9 కర్మేచ, అర్ధేచ, మోక్షేచ, కామేచ, నాతిచరామి అనే భావాన్ని అర్తం చేసుకుని దేహాలురెండైనా ఆత్మ ఒక్కటేనన్న భావనతో మగవాడితో సహవాసం చేసే అమ్మాఇయి జీవిత భాగస్వామిగా వస్తానంటే అబ్బాయిలు కాదంటారా?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Prema+Pustakam+Prema+Sastram**

* * *